# ముందుగతి గానవే చిలకా

## 1

మూర్ఖాళ్ల ముచ్చటకె ముఃసేవు తుళ్లేవు ముందుగతి కానవే చిలకా అనే తత్వ్యం పాడుతున్నాడు గుడ్డివాడు అది మూడవతరగతి రైలుపెట్టె, రైలు టకటకా ధణధణా చప్పుడు చేస్తూ లయబద్ధంగా రైలు పెట్టెలను వూపుతూ దూసుకుపోతు న్నదిగుడ్డివానిని మొదటితరగతి, రెండవతరగతి, చివరి ఇంటర్ క్లాస్ పెట్టెల్లోకి రానివ్వరు, యెలాగో పెట్టెలో దూరినా డబ్బులు రాలవు, గుడ్డివాడు వాడి కూతురూ ప్లాట్ ఫారమ్ వేపుగాకాక రెండో వేపు జనులుగమనించని వేపునించి యెక్కుతారు, ఈ స్టేషన్లోయెక్కి రాలి నన్నె పైసలు మూటగట్టుకుని తరువాత స్టేషన్లో దిగుతారు, మరో రైలుఅటునించి వస్తుంది దాని లోనూ అంతేగమనించని వేపునించి యెక్కి మళ్లా తత్వాలు పాడతారు డబ్బు చేసుకుంటారు, తమ ఊరు స్టేషన్లో దిగిపోతారు, ఒక్క సారి దేవుడు కనికరిస్తే ఒక పెట్టెలోనించి రెండో పెట్టెలోకి పోగా ఆనాడు పదిహేను రూపాయల చిల్లర వరకూ రాలుతాయి, వారి ఆనందానికి అంతముండదు, మంచి తిండితినవచ్చు కాస్త మంచి చొక్కా కొనుక్కోవచ్చు.

పిచ్చమ్మకిముందు నలుగురు సంతానం నష్టపోయారా దంపతులు, అందుకని బతికిన పిల్లకు పిచ్చెమ్మని పేరుపెట్టారు.

పిచ్చీ అని పిలిస్తే మంచం మీద పడుకుని కాళ్లూ చేతులూ ఆడిస్తూ ఆడుతున్న పిల్ల తలెత్తి చూస్తుంది

పిచ్చమ్మతరువాత తొమ్మిదేళ్లవరకు ఆదంపతులకు మళ్లా

సంతానం కలగలేదు, అందుకని కూతుర్ని గారం చేశారు తొమ్మిదో యేట పిచ్చమ్మకి తమ్ముడు పుట్టాడు. తల్లీ తండ్రి యిద్దర్నీ ముద్దు చేశారు కొడుకు పేరు కామేశం.

హైస్కూల్లో లెక్కల్లో ఫస్టుమార్కు పిచ్చమ్మదే, నిలబడి నోటితోనే లెక్కచేసి ఆన్సరుచెప్పేది, వడ్డీలెక్కలు మరీబాగా చేసేది, చక్రవడ్డీగూడా నోటినేలెక్కగట్టేది, బల్లమీదచేసి చూత మంటే స్టెప్స్ వరసగా వేయలేకపోయినా ఆన్సర్ కరెక్టుగా తెప్పించేది. స్కూలు కెన్నడూ నాగాలేదు. అందుకనిమెచ్చి హెడ్‌మిస్ట్రెస్ లెక్కలపుస్తకం బహుమతి యిచ్చింది. ఆటెక్స్ట్ గ్రంథకర్త హెడ్‌మిస్ట్రెస్సే.

హైస్కూల్ చదువు కాగానే మంచిసంబంధం అందింది. పెళ్లిచేసి అత్తింటికి పంపారు తల్లి దండ్రులు, అత్తింట్లోనూ బావగారికీ, మామగారికీ లెక్కలు చూడటంలోనూ సాయ పడింది. వ్యవహారజ్ఞానం కలిగింది, కొడుకు పుట్టేప్పటికి పిచ్చె మ్మ వయస్సు పద్దెనిమిదేళ్లే, అత్తారింటిపేరు బొంగరంవారు.

పట్నంవెళ్లి కోర్టుపని కానిచ్చుకొని వస్తున్న సంగయ్య, పిచ్చమ్మభర్త, స్టూడెంట్స అల్లర్లలో పోలీసుకాల్పుల్లో గుండుతాకి పోయాడు, కూడావస్తున్న బంధువులు టాక్సీలో యింటికి వెళ్లారు, కర్మలైపోయినై అత్తామామా బాగాఆలోచిం చి, తమ పెద్దకోడలుపోయి యెనిమిదేళ్ళయినా, పిల్లనిస్తామని వస్తున్నా పెద్దకొడుకు సూర్యం యింకాపెళ్లాడలేదని గమనించి పిచ్చమ్మను, ఆమెబిడ్డను తీసికెళ్లి పుట్టింట్లోదిగవిడ్చారు, పిచ్చ మ్మ కలుపుగోలు మనిషి మరి.

ఇంకా చిన్నపిల్లగదూ నిందలు పడుతుంది వదినా, అందరితో చనువుగా తిరుగుతుంది, లోకం పోకడ తెలియదు, దాని మొగుడువంతు భూమి దానిపేర పెట్టేస్తాం, మీ దగ్గరే వుండనీయండి, మేమువచ్చి మనమడినీ కోడలినీ చూసి పోతూ వుంటాము, అని దూరదృష్టిగలవారై మంచిచెప్పారు మామగారు, వియ్యంకుడు ఒంటరిగా వుండగా చూసి రహస్యంగా చెప్పాడు.

జుట్టు తీయిస్తాము అంటే కోడలు యేడవలేదనుకోండి తీయించేయండి, కాలం బాగాలేదు.

పిచ్చమ్మ తమ్ముడు చదువుకి సాయం పట్టింది. తల్లి దండ్రులకూ సాయపడేది, అయినా యెందుకో దేవుడు చిన్న చూపు చూశాడు. పిచ్చమ్మ కొడుకు రంగడు నాలుగోయేట కామెర్లువచ్చి మందులు పనిచేయక వ్యాధిముదిరి పోయాడు.

అక్క పిచ్చమ్మ సాయంతో తమ్ముడు కామేశం ఇంజనీరింగ్‌లో సీటు తెచ్చుకున్నాడు కోచింగ్ సెంటర్‌తో పనిబడ లేదు.

కొడుకుపెళ్లి చూడాలని ముచ్చటపడి, బంధువులమ్మాయిని తులసినిస్తామని రాగానే, ఒప్పుకుని పెళ్లి చేసేశారు తల్లి దండ్రులు. కామేశం ఇంజనీరింగ్ పూర్తిచేసేలోపల, ఒక కొడుకూ కూతురూ కలిగారు.

మరదలు తులసి తన అలంకారం పరిశీలిస్తూ వుండటం చూసి పిచ్చమ్మ తానే తండ్రితో అన్నది.

జుట్టెందుకు నాన్నా! తీయించేస్తా మరదలుకి కంటగిం పుగా వున్నది.

తండ్రి వొప్పుకున్నాడు గానీ తల్లి బాగా యేడిచింది.

పిచ్చీ! వంటిమీద కాసిని నగలూ తీసేస్తావా? నేమాడ లేనే, బోసిచేతులూ, బోసిమెడా, ముసుగూ, తెల్లచీరా చూడ లేను, దేముడికెందుకో కన్నుకుట్టి మనుమడినీ అల్లుడినీ తీసుక పోయాడు, బొట్టూకాటుకా యెలాగోలేవు, తాంబూలం వేయవు గాజులన్నా వుండనీ, మెళ్లోతావళమన్నా వేసుకోమ్మా! అని శోకించింది. పిచ్చమ్మ తల్లిని ఓదార్చి సరే నన్నది.

తమ్ముడు కాంట్రాక్టు పద్దతిమీద విదేశంలో ఉద్యోగం చేసి వచ్చాడు. రెండేళ్ల తేడాలో తల్లీ తండ్రీ, పోయారు.

ఇంటి వ్యవహారమంతా పిచ్చమ్మ చేతిలో కొచ్చేసింది, తమ్ముడు యెదురు చెప్పడు అక్కే తల్లి అను కుంటాడు,

తండ్రి బిజినెస్ అందుకున్నది పిచ్చమ్మ, తండ్రి ప్లీడ రు గుమస్తా చేసేవాడు, తాకట్టు పెట్టుకుని అప్పులిచ్చే వాడు ప్రామిసరీ నోటు రాయించుకుని అప్పుయిచ్చేవాడు. వెండీ బంగారం, యినుమూ, ఇత్తడీ, రాగీ గాక విలువైన వస్త్రాలు గూడా తాకట్టుపెట్టి అప్పులు అడిగి పట్టుకుపోతూ ఉండేవారు. వడ్డీ అసలూ చెల్లించీ తమవస్తువులు విడిపించు కెళ్లేవారు, అదంతా స్వయంగా చూస్తుండగా బిజినెస్ కరతలా మలక మైంది, పనివాళ్లు గూడా మట్టెలు, మంగళసూత్రాలు, ముక్కు పత్తులు, చెవులదుద్దులుకూడా పెట్టి చిన్నచిన్న అప్పులు అడగ సాగారు.

తమ పెంకుటిల్లు డాబాగా మార్చింది పిచ్చమ్మ, అందులో తాముంటారు. పక్కన ఖాళీస్థలం తమదే. దానిలో ఆధునిక పద్ధతులమీద నాలుగంతస్తుల బిల్డింగ్ లేవదీయించింది. అద్దెల కిచ్చింది, దొండ్లో మామిడి, కొబ్బరిచెట్లూ కొంతఆదాయమిస్తాయి.

తమ్ముడికీ మరదలుకీ, మధుమేహం రక్త పోటూ వచ్చాయి, ఆహార నియమం పాటించటం వల్లా మందులవల్లా బలహీనమై పిచ్చమ్మమీదే బాగా ఆధార పడ్డారు.

మేనల్లుడూ మేనగోడలూ చదువుతున్నారు.

వాళ్ళున్న వూరు బాగా విస్తరించి పట్నంలాగా అయింది. కాలేజీలు, కోచింగ్ సెంటర్స్, నర్సింగ్ హోమ్స్, క్లినిక్స్, రెస్టారెంట్స్ సినిమా థియేటర్లు హోటల్స్ కాక, రకరకాల వ్యాపారం పెట్టుకుని జనసంఖ్య పెరిగింది.

పిచ్చమ్మ వ్యాపారం యింతింతై వటుదింతయై అన్నట్టుగా వేలల్లోంచి లక్షకు చేరింది. ఆఫీసర్లకి, పోలీస్ డిపార్ట్‌మెంట్‌వారికి, కోర్టుతో పనిబడినవారికి ఆమెతో పనిబడింది.

కార్లలో వచ్చే ఆఫీసర్లూ ఫంక్షన్స్‌కి ఆహ్వానించి కారులో తీసికెళ్ళే ఆఫీసర్ల భార్యలూ ఉన్నారిప్పుడు. చాలా పాప్యులర్ అయినారు. ఎన్నికలకు నిలబడండి అని హాస్యాలాడుతారు. బిజినెస్ యింకా వృద్ధి అవుతుంది.

అదంత మంచి ఆలోచన గాదు. కొత్త నీరొచ్చి పాత నీటిని గూడా తీసుకుపోతుంది అంటుంది పిచ్చెమ్మ.

ఇపుడు పిచ్చమ్మ వంగపండురంగు పట్టు చీరలూ, జరీ అంచున్న నూట యిరవయ్యో నంబరు నూలు చీరలూ, కంచి, ధర్మవరం తెల్ల పట్టుచీరలూ కడ్తున్నది. చేతులకి గాజులే గాక, వేళ్ళకి రవ్వల ఉంగరాలు మెరుస్తాయి, మెడలో గొలుసూ, తావళం, కాళ్ళకి చెప్పులూ, చేతి సంచీ, ఒక సెకండ్ హాండ్ కారూ దానికో షెడ్డూ వెలిసినై.

తులశమ్మ తన ఆడబడుచు తాంబూల చర్వణం చేయటం చూసింది. కొబ్బరినూనెలో కర్చీఫ్ చివర ముంచి కాటుక తుడుచుకోటం చూసింది. అర్ధరాత్రి యింటికి రావటం చూసింది కొత్తముఖం తెల్లారుజామున తమ గేటు వదలటం చూసింది. ఆమె గదికి ఆనుకుని చిన్నగది ఉన్నది, దానిలో చిలక్కొయ్యకి విగ్గులు చూసింది, తన కూతురేమౌతుందోనని భయపడింది. తనకే లోటూ లేదు, వంటినిండా నగలు, ఇన్సులిన్ యిచ్చేందుకు చెకప్ చేసేందుకు డాక్టరమ్మ వస్తుంది, తాను చేయలేనినాడు ఆడపడుచే వంటచేసి వడ్డన చేస్తుంది, తామిప్పుడు మేడలో ఉన్నారు, వదిన గదిలో డ్రెస్సింగ్ టేబిల్, దానిమీద పరిమళ ద్రవ్యాలు కాక తలపిన్నులు, కర్ణాభరణాలు కనిపించి తులశమ్మకు భయమెక్కువైంది.

ఓనాడు కూతురు కబుర్లు చెపుతుంటే, ధైర్యం చేసి హెచ్చరించింది తులశమ్మ.

నువ్వు మీ అత్తయ్యతో అందరిళ్ళకూ తిరక్కు, మీ అత్తయ్య రాజకీయాల్లో గూడా అడుగు పెట్టినట్టున్నది, యేదైనా పార్టీలో సభ్యురాలేమో, ఆమె పెట్టే ఆశకు లొంగకు, నువ్వు బోళా పిల్లవి, మోసం గ్రహించలేవు, వ్యామోదాన్ని

గుర్తించలేవు, భ్రమకు లోనౌతావు, మీ అత్తయ్యంటే గడి దేరింది, రాటు దేలింది, నెగ్గుకొస్తున్నది, మెరిసేదంతా బంగారం గాదు నాగా! డబ్బు శాశ్వతం గాదు, మీ నాన్నగారు మెతక, ఆయనచేత వ్యాపారం పెట్టించింది మీ అత్త, అప్పు మీదే ఆధారపడ్డారు, ఆమే దైవం అని నమ్ముతున్నారు.

కూతురు నాగలక్ష్మి నవ్వింది, నాన్న అనారోగ్యం వలన జాబ్ చేయలేకపోతున్నాడనే అత్తయ్య వ్యాపారం పెట్టించింది బాగానే సాగుతోందిగా వ్యాపారం, నాన్న కొట్టుమీద కూచోటమే, నువ్వు అనుమానం మనిషివి, భయం యెక్కువ, అత్తయ్య నాకు సంగీతం నాట్యం నేర్పిస్తున్నది, అన్నయ్యకూ నాకూ మంచి సంబంధాలు చూస్తున్నది, చాలా గొప్ప వాళ్ళ యిళ్ళకే హోదాలో ఉన్న వాళ్ళ యిళ్ళకే వెళ్తున్నాము. అన్నయ్య మెడిసిన్ చదవబోతున్నాడు, విదేశం పంపుతుంది అత్తయ్య, డెప్యూటీ కలెక్టర్ కూతుర్ని స్తామంటున్నారుట అని తీయగా నవ్వి గర్వంగా చూసింది.

తులశమ్మ నిర్ఘాంతపోయింది, తన హెచ్చరిక కూతురు చెవిలో దూరలేదని తెలిసిపోయింది.

యే డెప్యూటీ కూతురూ? ఉబ్బసంతో బాధపడుతూ వుంటుందీ ఆ అమ్మాయేనా? ఆ అమ్మాయి నీ అన్నకన్న రెండేళ్ళు పెద్దది. మాటిచ్చిందా మీ అత్తయ్యా? అని నోరు వెళ్ళబెట్టింది.

యేమో యింకా వివరాలు తెలియవు నాకు, అత్తయ్య నడిగి చెప్తా అని కూతురు కారు హారన్ విని పరుగెత్తింది.

ఉండబట్టలేక తులశమ్మ కొడుకు రమేష్‌కి వార్నిం గిచ్చింది.

మీ అత్తయ్య చూపించే అమ్మాయిని చేసుకోనని చెప్పే యి. పెళ్ళిలోగూడా రాజకీయాలేనా? యెంతసేపూ డబ్బేనా పావనం? ప్రేమాభిమానాలూ, గౌరవమర్యాదలూ లేవా? అలా అరవటం రమేష్‌కి యిష్టంలేదు, మోటర్ సైకిలెక్కి కాలర్ ఎగ రేసుకుంటూ మెడికల్ కాలేజీకెళ్ళటం, కారులో అందమైన ఆడ పిల్ల పక్కన కూచుని సినిమాకు పోవటంమీద పోతున్నది మనస్సు,

## 2

పిచ్చమ్మ యింటికి రెండువైపులాగూడా పాతయిళ్ళనేల మట్టం చేసి ప్లాట్స్ లేవదీశారు భాగ్యశాలురు.

పక్కబిల్డింగ్‌లో ఒక అపార్ట్‌మెంట్‌లో వుంటున్న కనక రత్నం ఫోన్‌చేస్తే ఆమెకోసం యెదురుచూస్తున్నది పిచ్చవ్వ, వాకిట్లో కారాగింది. డ్రైవర్‌దిగాడు. పిచ్చమ్మ మెట్లమీదే కంటబడింది.

దొరగారు మిమ్మల్ని వున్నపళంగా రమ్మన్నారమ్మ అని సెల్యూట్ కొట్టాడు.

పిచ్చమ్మ దయగాచూసి అన్నది నువ్వట్లాపోయి టీ తాగిరా యిందు, నేనుబట్టలు మార్చుకునివస్తా, అనికొంగువిప్పి పదినోటు అందించింది.

కారిక్కడే ఉండనీయండి, అడకారాపే చోటు లేదు. ఆ గొందిలో నాకు తెలిసిన టీస్టాలున్నది, సంతోషంగా నోటందుకుని వెళ్ళాడు.

అలాగే ఉండనీ, నువెళ్ళిరా, అంటున్నది, కనకరత్నం వచ్చింది మెట్లెక్కుతూ కారుచూసి నవ్వుతూ అడిగింది.

కారు కొనుక్కున్నారా? మారుతీ డీలక్సుగాదిదీ? చాలా అందమైనకారు, డ్రైవర్ని పెట్టుకున్నారా?

లోపలికి పోదాం గాకనకం, కారుమాదికాదు, కౌన్సిలర్ది. ఆయన వ్యాపారంగూడా నడుపుతున్నాడు. వాళ్ళమ్మాయికి సంబంధం చూడమన్నాడు, యెంతడిగారూ ఆవిషయాలు మాట్లాడటానికి రమ్మని కారుపంపాడు. అంటూలోపలికి దారితీసింది.

సాయంత్రం అయిదయింది, టీ తాగేవేళ, వీళ్ళిద్దరూ పెరట్లో కుర్చీల్లో కూర్చోగానే, తులశమ్మ, ట్రేలో, టీ పళ్ళెంలో చిట్టి గారెలూ తెచ్చి మధ్యగా గుండ్రని బల్లమీదుంచి వెళ్ళిపోయింది.

వెండికెటిల్, పంచదారపాత్ర వెండిది, దానిమీద పూల డిజైన్ యెర్రని ప్లాస్టిక్ హేండిల్, పాలతోవున్న గిన్నె వెండిదే, స్పూన్లు రెండు వెండివి మెరుస్తున్నాయి అదిసెట్.

మీవేనా? అన్నది కనకరత్నం, అధునాతనంగా అలంకరించేసుకున్నది. వలిపెంలాంటిచీరా, లోనెక్ బ్లౌజ్ మెరిసే

నగలు కాసిని మంగళ సూత్రాలూ గొలుసూ వమిటలోంచి కనబడుతున్నాయి, నాజూకైన నెక్లెస్.

మావిగాదు, ఒకమ్మాయి తాకట్టు పెట్టుకున్నది. డబ్బు యిబ్బందిలో ఉన్నదట, వాడకపోతే వెండి వస్తువుల మెరుపు పోతుంది, మీరువాడుతూ వుండండి అత్తయ్యా, షికాయినీళ్లలో కలిపి ఆ నీటితో కడిగితే మెరుస్తూనే ఉంటాయి, మంచినీటితో కడిగాక మెత్తని గుడ్డతో తుడవాలి అనిచెప్పింది, కప్పుల్లో టీ వంచి పాలూ పంచదారా కలుపుతున్నది పిచ్చెమ్మ.

చాలా మానేజ్ చేస్తున్నారే? అన్నెట్లా గుర్తుంటాయి? పొరపాట్లు జరగవూ? అని టీ అందుకున్నది కనకరత్నం గారె తింటున్నది.

కాగితంమీద రాసి తేదీ అడ్రసూ వ్రాసి వస్తువుకి అతికించి వుంచుతా, బట్టలమీద చీటీకుట్టి వుంచుతా, నామేనల్లుడు పుస్తకంలో వివరంవ్రాసి ఆ పుస్తకం యెదురుగా వుంచుతాడు. పేరు మొదటి అక్షరం లేకపేరూచూసి పేజీతిప్పితే అన్నీ తెలిసి పోతాయి, పొరపాటుండదు, టీ తాగుతూ చెప్పింది పిచ్చమ్మ.

టీ నాజూగ్గా తాగి కప్పులో కొంచెంవదిలేసి ట్రేలో వుంచింది కనకరత్నం ఒక్కగా రేకున్నది.

మీకు థాంక్స్ అడగ్గానే అవసరాని కందించారు నా వస్తువు నా కివ్వండి. ఇదుగో డబ్బు అని చేతిసంచీనించి నోట్లు తీసి లెక్కపెట్టి బల్లమీదుంచింది, చాలా సమర్థులు మీరు, నా

తీరని కోర్కెగూడా తీర్చారు. తీర్చగలరనుకో లేదు, యేదో నా ఘోష వినేమనిషి దొరికిందని చెప్పతున్నాను. మీకు నా ఆవేదన సరిగా అర్ధమైంది. మీరు వెళ్లమన్న థియేటర్ యేంజల్ టాకీస్కి వెళ్లాను, సరీగ్గా నా కోసమే యెదురు చూస్తున్నట్టు నాచిన్ననాటి మిత్రుడు కనిపించాడు, ఇద్దరం సగం సినిమా చూసి, ఇంటర్వల్ రాగానే లేచాము, రెస్టారెంట్ కెళ్లాము, అతని కారులో పూరంతా తిరిగాము, నన్నింటి దగ్గరదింపి వెళ్లాడు. రేపే మాఆయన కాంప్నించి వస్తారు. అందుకని నగలిడిపించు కెళ్దామని వచ్చాను, ఆయనకు బీరువా కెలికే అలవాటున్నది, తెలిసిపోతుంది, ఆయనకు తెలియ నీయకండి, అని తెచింది, నగ సంచీలో పెట్టుకున్నది.

నాపేరునీకు సరిపోతుందేమోకనకం, యెందుకు తెలియనిస్తాను, పనివేళా వచ్చిచెపుతా నంటావా?

పిచ్చమ్మా లేచింది, నగతెచ్చిన పెట్టె లోపలుంచాలని పోబోతున్నది, డబ్బు పెట్టెలో పెట్టింది.

లెక్కచూసుకున్నారా? సరీగావడ్డీకట్టానా? అని నవ్వింది కనకం.

ఆ ఆ సరిగానేకట్టావు లెక్కలు లెక్చరర్విగదూ, ఆమెను పోనిచ్చి తాను లోపలికి వెళ్ళింది పిచ్చమ్మ.

మరదలొచ్చి ట్రే తీసికెళ్లింది.

డ్రైవరొచ్చి హారన్ మోగించగానే పిచ్చిమ్మవచ్చి కారులో వెళ్లిపోయింది, మరదలువచ్చి వీధి తలుపేసుకున్నది.

పిచ్చమ్మ తేరుకున్నది, మీకింకా నిషాతగ్గలేదే, వాళ్ల ఐ. టీ. విజిలెన్సు శాఖవారొచ్చేట్టున్నారని సూచించారు. మీరు పుష్పావతినేమీ చేయకండి, ఇయ్యాలని వున్నంతే యిచ్చి పంపేయండి.

అది నన్నేం చేస్తుందీ సోషల్‌వర్కర్ అంతేగా మొగుడు వ్యర్ధుడూ ఆడ పిల్లలకి పెళ్లిచేయలేక పోతున్నది, కొడుకులకి వుద్యోగా లిప్పించలేక పోతున్నది, వాటికి సాయపడమనటం పోయి, సిమ్మెంట్ తయారుచేసే వ్యాపారమని మొదలుపెట్టి, సిమెంట్ బస్తాల్లో నల్లధనం కూరి దాచానుట, అది బైటపెడతానని తెలివిబైట పెట్టింది అన్నాడు కోప మొచ్చినట్టుచూశాడు.

పిచ్చమ్మకుగొంతులో యేదోఅడ్డుపడినట్టు బాధకలిగింది. యేమోచేప్పలేం, చేయగలదేమో, కొంతమంది చచ్చిసాధిస్తారు నాతోటికోడలంతే చేసింది, నాబావగారికి కన్నులొట్టపోయింది కొద్దిసేపుండి వెళ్లిపోయింది పిచ్చమ్మ.

## 4

పిచ్చమ్మ పేరు ప్రఖ్యాతులువిని ఒకగూర్ఖా వచ్చి

యేదైనాజాబ్ చూపుతారా మేడమ్! అంటూదణ్ణంపెట్టాడు.

రాత్రి పగలూ వాచ్‌మన్‌గా వుంటావా? అన్నది.

తలూపి మళ్లా దణ్ణం పెట్టాడు. నెలకువెయ్యి, యాడాదికి రెండుజతల దుస్తులూ, పండుగులకు పబ్బాలకు బక్షీస్ అని ఒప్పందంచేసి అడ్వాన్స్‌యిచ్చి పత్రం రాయించు కున్నది. లాయర్ సంతకం చేశాడు.

రెండు నెలలయేప్పటికి ఇంకానాలుగు వీధులవారుగూడా పెట్టుకున్నారదే గూర్ఖాని, వానికి ఆయుధంపట్టే లైసెన్సున్నది, పిచ్చెమ్మ పెద్దటార్చ్ కొనిచ్చింది, తమ్ముడు కామేశం చిక్కి పోతూ నీరసిస్తూ పడక వేస్తున్నాడని, మరదల్ని హెచ్చరించి పూదరపెట్టి తిరుపతి ప్రయాణం పెట్టింది పిచ్చమ్మ, ముందే అన్నీ నిశ్చయింప బడినట్లు, పెళ్లివారూ తరలివచ్చారు తిరుపతికి. మేనల్లుని కిస్తామన్న పిల్లతో వాడిపెళ్లీ, మేనగోడల్ని చేసుకుంటామన్న వారితో నాగలక్ష్మిపెళ్లీ కానిచ్చింది, దైవ దర్శనం చేసుకున్నారంతా, ప్రసాదం కొన్నారు, బొమ్మలూ పటాలు కొన్నారు, పాపనాశనం, పాతాళ గంగల్లో స్నానాలు చేశారు, పెళ్లివారు వెళ్లిపోయారు.

పిచ్చెమ్మ ఆ చుట్టుపట్ల అంతాచూసి దేవస్థానంవారి నుంచి ముప్ఫైవేలూ తీసుకున్నది. ఒక రచయిత్రి తన "పద్మావతీ వైభవం" అనే ద్విపదకావ్యానికి దేవస్థానంవారు డబ్బు యిస్తారు పట్టిమ్మని అచ్చుపుస్తకం తనదిచ్చి రైలు చార్జీలిచ్చింది. ఇదంతా చేసుకొచ్చేప్పటికి నెలా పదిహేను రోజులు పట్టింది.

ఇంటికి వచ్చాక, తాపీగా, ఫ్రెండ్సందరికీ తిరుపతి ప్రసాదం పంచివస్తుండగా, దారుణమైన వార్తలు విన్నది పిచ్చెమ్మ, స్కాములు బైటబడి, ఘనామనుషులు అరెస్టౌతున్నారు, అయినారు బెయిల్మీద విడుదలైనారు, కొంతమందికిబెయిల్ అందలేదు, అన్నిటిలోనూ స్కాములే, తనఖాబాంక్ అప్పులివ్వటంలో యేటికిందభూమి అమ్మకంలో, సిమెంట్లో ఒకటేమిటి వీలైనచోటల్లా లక్షలుస్వాహా, పేదలనోట్లో మట్టి.

అన్ని టికన్నా గుండెల్లో గుబులు పుట్టించింది, ఒకగృహిణిని చంపి అర్ధరాత్రి దహనం చేసేశారుట, దాని వివరాలు తెలిసి నమ్మాయిని మాయం చేశారు, యెవరో ఒక బైరాగి దూరాన మర్రి చెట్టుకింద గోనెకప్పుకుని, తలకిందరాయి పెట్టుకుని కలత నిద్ర పోతున్నాడు, మంచితిండిలేక సరిగానిద్ర పట్టలేదుట, మెలుకువవచ్చి లేవలేక కళ్లు తెరిచి తలతిప్పి చూశాడుట, చితి మండుతుండగా ఆ వెల్తురులో తెల్లనికారూ, కిరోసిన్‌డబ్బా, కాసిని కట్టెలూ, కారునంబరూ కంటబడ్డాయిట, అదంతా పని పూర్తిచేస్తున్న వారు కంటబడ్డారు, నల్లనిగుడ్డ ముఖాలమీద వేలాడు తున్నది, యెగసనతోస్తూ దహనకాండ త్వరగాపూర్తిచేయాలని చూస్తున్నారట, మరునాడు, కనపడని యిద్దరు స్త్రీలకోసం గాలిస్తున్న పోలీసులకి వార్త అందింది. ఆచూకీ తీయాలని వెళ్తే బైరాగిలేడు, కొంతమందికూలీలు అటుగావచ్చి చెప్పారు.

ఆబైరాగి నెవరో సీకట్లో చితకబాదుతుంటేసామీ అడి కేక లకి మేము లగెత్తివస్తూ పెద్దోళ్లనుగూడా పోగుచేసి వచ్చేతలికి చితకబాదుతున్నవాళ్లు, మేము గుర్తిస్తామని పారిపోయారు, ముఖాలమీద నల్లని గుడ్డలున్నాయి, మేము బైరాగిని మోసు కెళ్లి అస్పతాల్లో ఉంచాము, ఆడు చావుబతుకుల మీదున్నాడు, మాయమైన అమ్మాయి బైరాగి మేనగోడలు కూతురేట, పని కెల్తా వుంటుంది. బైరాగి తెలివితప్పాడు. తలకి గట్టి దెబ్బలే తగిలాయి, తలపగిలింది, అడుబతికితే ఏమైనా తెలుస్తుందేమో అని వన్నలోకి వెళ్లిపోయారు.

పిచ్చమ్మ రహస్యంగా యేడిచింది, పుష్పహింకమైన విగ్రహం కళ్లకు కట్టింది, పుష్పా! అసలు యిబ్బందేమిటో నాతో చెపతే

చక్కదిద్దేదాన్నే కర్కోటకుడితోనా చెలగాటం? గుంభనగా పన్ను నెరవేర్చుకుంటావని అనుకున్నాను, నన్ను మోసం చేశావు, నీ పని నువ్వు చేసుకుని దులిపేసుకోవాలి అని దుఃఖించింది.

ఒక్కొక్కరోజు గడుస్తుంటే పిచ్చమ్మ ధైర్యం సడలిపో సాగింది, దిట్టతనం బీటలు వారింది, తాకట్టు సొమ్ము విడిపించు కోటానికి వచ్చిన క్లయింట్లకు అసలు రొఖ్ఖం యిాయగానే వడ్డీ పెరెత్తకుండా సొమ్ములిచ్చేసింది.

వడ్డీగూడా సమకూరుద్దామనే చూశా పిచ్చమ్మా! అంద లేదు, అందితే యిచ్చేవాడినే మనమరాలి పెళ్లి నిశ్చయమైంది పిల్ల వంటిమీద బంగారం వుంచాలన్నారు, ఆ సొమ్ములు పిల్ల తల్లివే, అని నగలు మూట గడుతూ వడ్డీకోసం వత్తిడి చేయలేదే అని చూశాడు.

దానికేంలే జోగయ్యా! అసలు చెల్లు పెట్టావుగా, వూళ్లో అల్లర్లు దోపిడీలు జరుగుతున్నాయి, యెవరి సొమ్ము వారికిచ్చే స్తే మంచిదని యిచ్చేస్తున్నా, అన్నది.

ఒక్కసారే తీవ్రమైన గుండెపోటువచ్చి తమ్ముడు రామే శం హఠాత్తుగా పోయాడు, మరదలు యేడ్చింది.

మొగుడికి సేవచేస్తూ నైనా సంతోషంగా వుందామను కున్నా, పిల్లలనెటూ ఆపలేను, దేవుడు నాకదీలేకుండా మొగు డిని తీసికెళ్లాడు, దేవుడా! నన్నుగూడా తీసుకు పోరాదా? ఇరు గు పొరుగు స్త్రీలు బంధువులూ ఓదార్చి లేవదీశారు. పెద్దకర్మ అయే వరకూ సాయంగా వున్నారు.

తులశమ్మ మొర దేవుడాలకించాడా అన్నట్టు భర్త పోయిన ఆర్నెల్లలోపునే, సెప్టిక్ ఫీవరొచ్చి తులశమ్మ పోయింది.

హత్య మిస్టరీ విడివడనేలేదు, విచారణ ఆగిపోలేదు, అదృశ్యమైన మరో స్త్రీ లక్ష్యం కావాలి.

పిచ్చమ్మ గుండిగలూ, కళాయిలూ, బిందెలూ, అటకల మీదినించి దింపించేసింది, ఇచ్చినంతే పుచ్చుకుని వారి వస్తువులు వారికందించేస్తున్నది, వెండిబంగారాలు వడ్డీ అడక్కుండా అసలు తీసుకుని యిచ్చేయటమూ మేనల్లుడూ మేనగోడలూ చూశారు, మేనల్లుడు ఘర్షణ పడలేదుగానీ మెల్లిగానే అన్నాడు.

మేం మెల్లిగా తాకట్టుసొమ్ము లిచ్చేస్తాంలే అత్తయ్యా, యెందుకూ త్వరగా యిచ్చేస్తున్నావూ? ఇవ్వవోకు.

పిచ్చెమ్మ నిదానంగా కళ్ళెత్తి చూసింది.

నీ ప్రైవేట్ ప్రాక్టీస్‌కి కావాల్సినవన్నీ కొనిపెట్టాగా రమేష్! నీ బార పేపునించి చాలా వస్తుంది. ఇంకా యీ పాపిష్టి సొమ్ము నీకెందుకు అన్నది.

కాని మేనగోడలు తిరగబడి, జగడమాడి, తాళంగుత్తి లాక్కున్నది.

నత్తి పిచ్చి ఉన్న వాడికి నన్నంటగట్టి బావుకున్నావుగా కాదూ? మా అమ్మ నీకు లొంగిపోవద్దని యేడుస్తు చెప్పినా వినక నిన్ననుసరించాను. నాకు మంచి పేరున్నదా? నాకు ఉభయ భ్రష్టుత్వం వుపరి సన్యాసం యిప్పించ దలచావా? చూస్తూ ఊరుకోవాలా? వీల్లేదు అని పాములాగా బుసలు కొట్టింది.

నీకు లక్షరూపాయల నగలున్నాయిగా, నా సొమ్మే లాగాలా నాగా! అని కళ్ళు తుడుచుకున్నది పిచ్చమ్మ.

నీ సొమ్మా అది? నిజం చెప్పు, నామీదే సంపాయించావు. ఆ సంపాదన ఆగిపోతుందనే అటువంటి మొగుణ్ణి తెచ్చావు. మా నాన్న నిన్నాదరించడని తెలుసు అని మీదికొచ్చి కొట్టినంత పని చేసింది నాగలక్ష్మి.

బైరాగి మృత్యువుతో పోరాడుతూ, బెడ్‌మీదే ఉన్నాడు, డాక్టర్లు తెలివి తెప్పించగలిగారు, మాట్లాడించగలిగారు. వాడే ముఖ్య సాక్షి, కారు వర్ణించి, కారు నంబరు చెప్పి, మనుషుల సంఖ్య, కొద్దిగా వర్ణన చేసి తుదిశ్వాస విడిచాడు. పోలీసులు బైరాగి మరణ వాఙ్మూలం రాసుకున్నారు. పుష్పావతి మొగుడూ పిల్లలూ కొంత సాక్ష్యమిచ్చారు, దాంతో ఆ హత్యకూ, హతురాలికీ పిచ్చమ్మకూ గట్టి సంబంధమే ఉన్నదని తేలింది.

ఓనాడకాత్తుగా అరెస్టువారంటు చూపించి పిచ్చమ్మను పట్టుకెళ్ళారు. తెలిసినవాళ్ళేగదా వాళ్ళు లేసి పంపేస్తారనుకున్నది పిచ్చమ్మ, రెండో స్త్రీ గూడా కనబడలేదు. అదీ హత్యేనని తేల్చారు, శవం దొరకలేదు.

నాకు తెలియదు, అవన్నీ జరిగే సమయంలో నేను తిరుపతిలో ఉన్నాను అని యెలిబీ చూపించగలిగింది.

మొత్తం విషయమంతా కక్కించాలని హింసలు పెట్టారు, యేమీ చెప్పక హింస భరించింది, మేనల్లుడు కొందరు డాక్టర్ల సాయంతో, వారి పరపతితో మేనత్తను విడిపించి యింటికి తెచ్చాడు.

వెనుకలు విరిగి, వళ్ళు హూనమైన అత్తకు ప్లాస్టరు పట్టీ వేయిం చీ, కట్టు కట్టించీ, పట్టీలు వేయించీ బెడ్‌మీదుంచాడు రమేష్.

దీనికంతకూ కారకుడు అరెస్టయి జైల్లో ఉన్నాడు, కిరాయి హంతకులూ పట్టుబడ్డారు. రిమాండ్‌లో ఉన్నారు, కేసు నడుస్తున్నది కోర్టులో.

పిచ్చమ్మ తన మేనల్లుడు రమేష్ దయవల్ల లేచి తిరగ సాగింది. కర్రిలసాయంతో నడుస్తుంది, తల కొంత పగిలింది గనక యేమీ గుర్తుండవు, చేతితో సరిగా అన్నం తినలేదు. కొంత పక్షవాతం గూడా వచ్చింది చేతులకి, హింసల వల్లా వచ్చింది అశక్తత.

రమేష్, అతని భార్య భాగేశ్వరి పిచ్చమ్మను కనిపెట్టి దయగా చూస్తున్నారు. కాని మేనగోడలు నాగలక్ష్మి దూషిస్తు తిట్టుతూనే ఉన్నది, తాళాలగుత్తి యివ్వలేదు.

డాక్టర్ అన్న రమేష్ మందలించాడు.

మరీ దురుసుగా బిహేవ్ చేస్తున్నావే నాగా! అత్తయ్యేగా పగబట్టినట్టు యేమీ అందనీయవు, తిననీయవు, కచ్చవల్ల అంటు న్నట్టున్నాయి నీ మాటలు, పెద్దదాన్నలా తూల్లుపడే మాట అనచ్చా? అది మంచి పద్ధతి గాదు, అశక్తురాలై మంచాన పడి నప్పుడే అంటున్నావు.

కస్సుమని అన్నమీదకి లేచింది చెల్లెలు.

నీ ధర్మపన్నాలు నా దగ్గర గాదు, నీ ఆస్మా భార్య యెదుట వల్లించు, నేనింటో లేకుండా చూసి, లేదా స్నానం

చేస్తుండగా చూసి బీగాలా ముసలామెకందిస్తున్నది నీ భార్య, అంటీ యింకా యెక్కడో రహస్యఅరల్లో సొమ్ములు దాచిందన్న మాట ముసల్ది, అవి నావే, యెందుకనిచ్చేయాలి, మంచి తర్ఫీదిచ్చి నన్నిలా తయారుచేసిందా ముసలామె, ఇపుడు పాప పుణ్యాలు, దేవుడూ, దయా దాక్షిణ్యమూ గుర్తు వచ్చాయా, నేను నా మొగుడుతో వేగద్దూ? యెటువంటివాడితో ముడిపెట్టింది నన్నూ, నా లైఫ్ పాడుచేసి, నన్ను భ్రష్టుమార్గాన పట్టించింది వదులుతానా ముసలిదాన్ని? వదలాలా?

చెల్లెలు ఆవేశం అహం చూశాడన్న, డాక్టరు గదూ ఉప శమనంగా అన్నాడు పాపాన్ని ద్వేషించు, పాపిని ద్వేషించకు అన్నాడు బాపూ, అమ్మ చెపుతూ ఉన్నప్పుడే గ్రహించక పోయావా? నిన్నూ ధనాశే పట్టుకున్నది, నువ్వది చూసుకో లేదు, నువ్వన్న మార్గాన పట్టించిందదే, అత్తయ్య జోలికి పోవోకు అని వెళ్ళిపోయాడు.

ఇంక యెటువంటి వార్తలూ వినాలని లేదు పిచ్చమ్మకి, కళ్ళనిండా నీరు కమ్మి యేమీ కనపడవు, తుక్లాలేర్పడుతునా యేమో అనుకున్నది, అద్దంలో చూసుకుని యెన్నాళ్లాయె! కర్రిలు లేనిదీ నడవలేదు, ఆకలిగా వున్నా యేమీ తినలేద పళ్లు కదిలినాయి, వూడినాయి, విరిగినాయి. మనస్సు స్వాధీ నం తప్పుతుంది, అనుకూలుడైన తమ్ముడు కామేశం గుర్తు వస్తాడు, భయభక్తులు గలిగిన మరదలు తులసి గుర్తుకస్తుంది.

డాక్టర్ మేనల్లుడే దైవంలాగా కనబడతాడు, ఆస్త్మా వ్యాధితో పోరాడుతూ అశక్తురాలైన భాగేశ్వరి మానవత్వం లాగా కనపడుతూ సాయుపడుతున్నది.

మిగిలివున్న మేథస్సు వాడుతూ భాగేశ్వరి సాయంతో తాకట్టువస్తువులన్నీ స్వంతదారుల కిచ్చేసింది. సొమ్ముఅందితే భాగేశ్వరికే యిచ్చింది, సొమ్ముచెల్లించలేక వస్తువులువదిలేసిన వారి ముఖాలు కనిపిస్తాయి. బొంగరంలాగా తనజీవితమంతా గిర్రున తిరుగుతూ గుర్తువస్తుంది, కాలమూ పరుగెత్తుతున్నది, కొన్ని ప్రామిసరీనోట్లూ చేనోట్లూ పనికిరాకుండా చింపించింది భాగేశ్వరిచేత. మేనగోడలు నిషూపెంచినా నిరుత్సాహపడక డబ్బుచెల్లుపెట్టినట్టు సంతకంచేసి, యిచ్చినంతే పుచ్చుకుని చేనోట్లు యిచ్చేసింది,

మంచంలో పడుకుని, రోజులు వెక్కిరిస్తూ శూన్యంలోకి చూస్తుంది, బొంగరం పిచ్చమ్మ, ఓపికున్నంతవరకూ, ఏ చేతితో నిక్కచ్చిగా డబ్బు లాగిందో, ఆ చేతితోనే వస్తువులిచ్చేస్తుంది, డబ్బు అందిందా లేదాగూడా గమనించదు.

సాయం సమయంలో శాస్త్రి గొంతెత్తి దాశరధీశతకంలోని పద్యాలు చదివితే గాలివాటానికి పిచ్చమ్మ చెవులలో దూసుతాయి.

కఫ వాత పైత్యముల్ కప్పినవేళ నీ స్మరణ కల్గునో కల్గదో! నాటి కిప్పుడే తప్పకచేతు నిభజన దాశరధీ!

ఒక్కోసారి నీరసించి కళ్లుమూసుకుని పడుకుంటుంది పిచ్చమ్మ, రైల్లో పోతున్నట్టూ, గుడ్డివాడి తత్త్వమూ వినిపిస్తాయి.

మూణ్ణాళ్ళ ముచ్చటకె మురిసేవు తుళ్ళేవు
ముందుగతి గానవే చిలకా!

లేచి ముష్టి వేయాలనుకుంటుంది పిచ్చమ్మ,
లేవలేదు, కళ్ళు తెరిచింది, యెదురుగా రమేష్
కొడుకుగోపీ నాలుగేళ్ళవాడు నవ్వుతూ కంటబడ్డాడు.

— ౦ —